పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం



# నంద్యాల జిల్లాను టూరిజం హబ్ గా తయారు చేస్తాం









మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూఖ్

**పెన్ పవర్, నంద్యాల, జులై 14:**నంద్యాల పట్టణంలోని చిన్న చెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్, చిన్న చెరువు పార్కును రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ రాజకుమారి తదితరులు పరిశీలించారు. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చక్కటి లొకేషన్లో చిన్న చెరువు కట్టపై పార్కును అభివృద్ధి చేసి ఆకర్షించే రీతిలో అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు. చిన్నపార్కులో రెస్టారెంట్ బిల్డింగ్ పునర్నిర్మాణ పనులు, చిన్నపిల్లల ఆట వస్తువులకు సంబంధించిన పరికరాలు, అవుట్డోర్ జిమ్, ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్, చెరువు చుట్టూ ప్రమాద నివారణ నిమిత్తం ఏర్పాటు చేసే ఐరన్ రక్షణ ఫెన్సింగ్, ఫుడ్ కౌంటర్ తదితర ఏర్పాట్లు ప్రజలందరూ ఆకర్షించే రీతిలో ఉన్నాయన్నారు. చెరువులో బోటింగ్ చేసేందుకు వీలుగా మోటార్ బోట్లు, ఫెడల్ బోట్ల నిర్వహణను మంత్రి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

రాష్ట్ర పర్యాటక, సినిమాటో గ్రఫీ, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ చిన్న చెరువును మరింత అభివృద్ధి చేయడంతో పాటు నంద్యాల చుట్టూ ఉన్న శైవ క్షేత్రాలన్నింటినీ కూడ అభివృద్ధి చేసి జిల్లాను ఏపీ టూరిజం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో పంచారామాలు ఎలా ఉన్నాయో, ఈ ప్రాంతంలో నవనందులు కూడా అలాగే ఉన్నాయని వాటన్నింటినీ అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చి నంద్యాల జిల్లాను టూరిజం సర్క్యూట్ గా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. జిల్లాలో శైవ క్షేత్రాలు అధికంగా ఉన్నందున వీటన్నింటినీ మరింత అభివృద్ధి చేసి తిరుపతి, శ్రీకాళహస్తి తరహాలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లాను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించి ఆ మేరకు చర్యలు తీసుకుంటూ నంద్యాల ను టూరిజం హబ్ గా తయారు చేస్తామని మంత్రి వివరించారు. నిదుల సమీకరణకు ఇబ్బంది లేదని ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ వ్యక్తులను భాగస్వామ్యం చేసుకొని రాబోయే రోజుల్లో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టూరిజంలో పెట్టుబడులు పెట్టేందుకు ఔత్సాహికులు ముందుకు వస్తున్నారని... వారందర్నీ ప్రోత్సహించి ఆంధ్రప్రదేశ్ ను టూరిజం హబ్ గా మారుస్తామని మంత్రి తెలిపారు. అటవీ, దేవాదాయ, పర్యాటకం సంయుక్తంగా సమీకృత ప్రణాళిక తయారుచేసి అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, ఆర్డీఓ మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27 నుండి 30 వ తేదీ వరకు జరిగే డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర తరగతులను జయప్రదం చేయండి- డి.వై.ఎఫ్.ఐ




**పెన్ పవర్,ఆత్మకూర్,జూలై14:** డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర తరగతులు ఈ నెల 27, 28, 29, 30 తేదీలలో నంద్యాలలో పట్టణంలో జరుగుతున్నవని యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మధు శేఖర్, జిల్లా నాయకులు శివ లు కోరారు. ఆదివారం పట్టణంలోని ధనుంజయ మీటింగ్ హాల్లో డి.వై.ఎఫ్.ఐ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో సమాజాభివృద్ధికి యువశక్తి చాలా అవసరం ఉందన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలోని యువకులు మద్యం,గంజాయి, పేకాట లాంటి చెడు వ్యసనాలకు లొనవుతూ శారీరకంగా,ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని, అందువల్ల సమాజాభివృద్ధి కుంటు పడుతుందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా మారిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు. ఈనెల 27 నుండి 30వ తేదీ వరకు నంద్యాల పట్టణంలో జరిగే రాష్ట్ర తరగతులు కు ప్రతి యువతి యువకులు హాజరుకావాలని వారు తెలిపారు. ఈ క్లాసుల ముఖ్య ఉద్దేశం ఈ దేశంలో జరుగుతున్నటువంటి రాజకీయ పరిణామాలు, యువత చెడిపోవడానికి ముఖ్య కారణాలు, సమాజంలో జరిగే దోపిడీ దారుణాల గురించి యొక్క క్లాసులలో శిక్షణ తరగతులు నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర క్లాసులు బోధించడానికి ప్రొఫెసర్లు, విద్యావంతులు, మేధావులు ఈ క్లాసులకు హాజరై వాళ్లు బోధిస్తారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ క్లాసును సద్వినియోగం చేసుకొని సమాజంలో యువతీ యువకులు బాధ్యతగా మెలిగి సమాజానికి ఉపయోగపడాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో డి.వై.ఎఫ్.ఐ నాయకులు జబీబుల్లా, కాశి, మౌలాలి, వరాలు, అలీ, తదితరులు పాల్గొన్నారు.